The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును
హైదరాబాదు దక్కన్

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ { శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ర ఆషాఢ బ॥ ౯ బుధవారము 27-7-32 { సంచిక ౨౪

పోలీసు కానిస్టేబిల్ తల పగులగొట్టుట

ఢిల్లీలో జూలై ౨౧ నాడు ఆలీపూర్ రోడ్ నిజ్ ఖల్ సన్ రోడ్డు జంక్షనువద్ద బండ్ల మార్గము నరిచూచు నొక కానిస్టేబిల్‌ను రాత్రి ౯ గంటల సమయమున నెవరో వెనుకనుండి తలమీద కొట్టిరి. పెద్దమోత కలిగెను. అతను వెనుదిరిగి చూడగా, ఇద్దరు యువకులు పరుగెత్తుట చూచెను. పోలీసులు వారిని ఆసుపత్రిలో ప్రవేశపెట్టిరి. అతనిస్థితి చావు బ్రతుకులమీద నుండెను. ముక్కు వెంబడి అమితముగా రక్తము కారుచుండెను. రివాల్వరు గుండు దెబ్బయని తేల్పబడినది. ప్రక్కనున్న ఖర్కీ తోటలో ఒక ప్రయివేటు సైకిలు మాత్రము కనబడినది. కాని పర్సులో ఒక పెన్సిలు, చేరుమాల కనబడినవి. మరునాడుదయము ఇద్దరు యువకులు ఆ సైకిల్ వద్దకుపోవుచుండగా, అనుమానముమీద అరెస్టుచేసిరి. వారికి విప్లవకారులకు సంబంధమున్నదని పోలీసు అధికారులు చెప్పిరి. సైకిలుదగ్గర కొన్ని కాలిగురుతులు కనబడినవి. సీనియర్ సూపరింటెండెంటు డిగేకిగారు డి. ఎస్. పి. డగ్లాసుగారు కేసు దర్యాప్తు చేయుచున్నారు.

ఇటలీ మంత్రులందరును రాజీనామాల నిచ్చుట

ముస్సోలినీగారు నిరంకుశాధికారి యగుట

గ్రాండి, మాస్కోనీ (అర్థికమంత్రి), గియూలియో (విద్యాశాఖమంత్రి) బట్టియా (కార్పొరేషను మంత్రి) రాకో [న్యాయశాఖామంత్రి] గార్లు రాజీనామాలనిచ్చిరి. ముసోలినీగారు విదేశాంగ మంత్రిగా పనిచేసెదరు.

కొంతకాలమున కొకసారి క్రొత్తవారిని మంత్రులుగా నియమించుచుండవలెను. కాని మొల్ల కాలమునుండి ఒకరే మంత్రులుగా నుండకూడదని ముస్సోలినీగారి అభిప్రాయమగుటచే ఈరీతిగా నిప్పుడు క్రొత్త మంత్రులను నియమింపవలచుట వలననే వీరు రాజీనామాల నిచ్చిరని ఉద్యోగులు ప్రకటించిరి.

నష్టపరిహారములను యుద్ధఋణములను పూర్తిగా రద్దుపరచవలెనని ముసోలినీగారు కోరుచుండుటచే లాసేనుసభకు వెళ్లిన గ్రాండీ మాస్కోనీగార్లు విఫలులగుటయే యిందులకు కారణమని ప్రజ అందరును తలచుచున్నారు.

ఈ మంత్రులతో పాటు ముఖ్యులగు సహాయ కార్యదర్శులు చాలమంది కూడ రాజీనామాల నిచ్చిరి.

జర్మనిలోని ప్రష్యాలో నిరంకుశ ప్రభుత్వము

వానుపాపెనుగారు స్టేటు కమీషనరు (డిక్టేటరు) గా నియమింపబడుట

జర్మనీలో అనగా ప్రష్యాలో వానుపాపెనుగారు స్టేటు కమీషనరు గాను ఎసెనుబర్గో మాస్టరు డాక్టరు బ్రాక్టు వోజెనుగారు డిప్యూటీ గాను నియమింపబడిరి. వీరిద్దరును నిరంకుశాధికారులు (డిక్టేటరులు) గా నుందురు.

హిండెను బర్గుగారి ప్రకటన

"ప్రష్యా రాజ్యాంగసభ (డయటు) లో నిప్పుడు అవష్టంభన మేర్పడినది. గాన నిది తొలగువరకును నేను లా అర్డరులకు పూచీపడజాలనని వానుపాపెనుగారు తెలిపిరి. నేను చాన్సలరుగా పనిచేయవలసియుండుటచే ప్రష్యాను డిక్టేటరుగా పరిపాలించుటలో బ్రాక్టుగారు నాకు ప్రతినిధిగా నుందురు. అవి నేను ఉదయమున జరిగిన మంత్రులసభలో దొరతనము వారి నిర్ణయమును చాన్సలరు హిండెనుబర్గుగారు మంత్రులకు తెలియజేసిరి.

"ప్రష్యాలో సోషలిస్టుల పరిపాలన మేర్పడుటచే యీ మధ్య దేశమునందంతటను అల్లరులు బయలు దేరినవి. దొరతనమువారు అల్లరులు నడపజాలరు." అని నాజీనాయకులగు హిట్లరు హ్యూగెను బెర్గుగార్లు వాదించిరి. వానుపాపెనుగారు వీరికి లొంగిపోయిరి. ప్రధానమంత్రిని నియమించుటకు హిండెనుబర్గుగారంగీకరించిరి.

సోషలిస్టులపై దాడి

హిండెను బర్గుగారి ప్రకటనవలన జర్మనీలో అత్యధికమగు సంచలన మేర్పడినది. ఇందువలన నెట్టి విపరీత ఫలితమేర్పడునో తెలియదు. బెర్లినులో అత్యవసర స్థితి యేర్పడినట్లు ప్రకటింపబడెను. బ్రాండెనుబర్గులో కూడ సైనిక శాసనముతో తుల్యమైన స్థితి యేర్పడినది.

పోలీసుశాఖ సైనికాధికారులకు వశపరుపబడెను. ప్రష్యామంత్రులను తొలగించుటకు మాత్రమేగాక సోషలిస్టులపై నభిమానముగల ఉద్యోగులనందరిని తొలగించుటకును పోలీసుశాఖను సంస్కరించుటకును కూడ వానుపాపెనుగారి కధికారమియ్యబడెను.

చీనా వీరయువతి

నేడు చీనా దేశములో మింగ్‌లోక్ అను వీరయువతి కీర్తింపబడుచున్నది. మొదట నీమె లండను ప్యారిసు నగరములందు న్యాయశాస్త్రమునభ్యసించుచుండగా నామెలో వీరలక్షణము లేమియు గోచరింపకుండెను. అసాధుముగ్ధ యువతి, కొన్ని వారములలో పెద్దసైన్యమునకు నాయకురాలై శత్రుసేనల చెండాడునని యెవ్వరును దలంప నవకాశము లేకుండెను.

కానియామె యిప్పుడు చీనాప్రభుత్వము వారిచే ప్రపంచ ప్రథమ వీరసైనికురాలుగా గౌరవింపబడుచున్నది. ఆమె చీనా, జపాను, యుద్ధములో జూపిన శౌర్యధైర్య సాహసముల వలన నామెను యూరపియను సంగ్రామములో ప్రసిద్ధికెక్కిన మహావైనికులతో సరిపోల్చుచున్నారు.

యూరపియను సంగ్రామములో పశ్చిమప్రాంతరంగములందు వైమానిక యుద్ధముల నరపిన రయో

కజపాను అధికారి యీచీనా వీర వైమానికురాలి నద్భుతముగా మెచ్చుకొన్నాడు.

అంతకంటెను మంచూరియాలో నుద్యోగము నందున్న జపాను వైమానికులీ వీరయువతి సాదరముగా గౌరవలసినదని యధికారులచే నాజ్ఞాపింప బడిరట.

మంచూరియాలో మొదట చీనా, జపాను దేశముల యుద్ధము ప్రారంభమైనప్పుడీ యాంగ్ లో కన్య లండనులో న్యాయశాస్త్ర పరీక్ష లన్నిటియందు దుత్తీర్ణురాలై ప్యారిసు నగరములో విద్యాభ్యాసము గావింప మొదలిడెను కాని యింతలో నే తనప్రియుడు మంచూరియా వైమానిక యుద్ధములో మడిసెనని వార్త వచ్చెను. అతడింగ్లాండులో వైమానిక శిక్షణము నొందుచుండగా వీరిరువురకును ప్రేమోత్పాదన మైనది.

వానిమరణ వార్త వినగానే యామెవిద్యాభ్యాసంగమును మాని, తనప్రియుని ఋణమును దీర్పుటకై తానుగూడ విమానయుద్ధములలో పాల్గొనదలచెను. అంతటనాక ఫ్రెంచి వైమానికుని యొద్ద తదవిహాన్యముల నన్నిటిని నేర్చుకొని, మరఫిరంగుల ప్రయోగము నెఱిగి, మంచూరియాకు జల్లి చీనావారి విమానదళములో జేరెను.

అందు మొదటి నుండియు నీమె ప్రసిద్ధికెక్కినది. జపాను వారీమె యున్నచో నదలిపోయియీమెకు 'గాలిదయ్య' మని పేరిడిరి. ఈమెనెట్లైన పడగొట్టవలయునని జపానువైమానికు లెల్లరికి నాజ్ఞ చేయబడెను.

కాని యామె యెన్నటికిని జిక్కలేదు. జపాను మందుగుండు కొట్టములను, రాత్రులందు వెళ్లి కొట్టి వచ్చుచుండెను. ఒకసారి యామె యేకాకినియై యాఱు శత్రువిమానములతో బోరాడి, యందు రెంటి నగ్నిజ్వాలల పాలుచేసి తక్కినవానిం పారద్రోల గల్గెను.

జపాను సేనావ్యూహముల నామె విమానముపై నున్నట్లుండి లెక్కించుచు పోవునట. ఇంకే యేచీనా వైమానికుడు నిట్లుచేయజాలక పోయెను. లో కన్యయున్నచో జపానీయులకు గుండెలు.

(కృ.వ)

పోలీసు అత్యాచారములు

బెజవాడలోను, తదితర సమీప గ్రామములలోను జరిగిన అత్యాచారముల నీదిగువ నుదహరించుచున్నాము.

స్త్రీలను హింసించుట

కొన్ని ఉదాహరణములు

౧. గరికిపర్రులో ౧౯-౩-౩౨ ఫిబ్రవరు నెలలో సారా దుకాణము పికెటింగు చేసిన చెరుకూరి విద్యమ్మ, నూరపనేని అన్నపూర్ణమ్మ, ఎనిగళ్ల లక్ష్మమ్మగార్లను పోలీసువారు హింసించిరి. జెడలు పట్టి లీడ్చిరి. తలపై నకుళ్ళనీళ్ళు కారపు నీళ్లు పోసిరి. నోటవచింపరాని దుర్భాష లాడిరి. దూరప్రదేశములలో తీసికొనిపోయి విడచిరి.

౨. ౧-౩-౩౨ మొదలు బెజవాడలో విదేశ వస్త్ర దుకాణములు పికెటింగు చేసిన ఎక్కలపు న్నమ్మ, తెమ్మల సత్యవతమ్మ, కోగంటి లక్ష్మమ్మగార్లను పోలీసువారు పలుబాధలు పెట్టిరి. కర్రలతో నెట్టిరి. అన్నము తిననియ్యలేదు. స్నానము చేయుచుండగా పొడిబట్టలు అపహరించిరి. కాలకృత్యములు నిర్వర్తించుకొనుటకు గూడ పోనీయకుండ దరిమిరి. ౧౦ మైళ్ల దూరమున నైజాము లోవదలివచ్చిరి. ఈచర్యను గూర్చి సత్యవతమ్మగారు యిచ్చిన స్టేటుమెంటు స్వరాజ్యలో ప్రకటింపబడినది.

౩. ఎలుకపాడులో ఉప్పుకేంద్రములో గ్రామనచారము చేయుచుండిన కొల్లిపర [illegible] కాంతమ్మ, నూరపనేని అన్నపూర్ణమ్మ, కోగంటి లక్ష్మమ్మ, గల్లికొండ రామమ్మ, పాలడుగు మహలక్ష్మమ్మ, యార్లగడ్డ రత్నమ్మ, మిక్కిలినేని వరలక్ష్మమ్మ, గార్లను కాటూరులో ౨౭-౩-౩౨ తేదిన దుర్భాషలాడిరి. బళ్ళలోనికి యీడ్చి పడవేసిరి, దూరప్రదేశములకు పంపిరి. ౨౮-౩-౩౨ తేదిన ఉప్పు చేసివచ్చిన ఆడవాళ్ళను కంట్రోల్‌గదలో ౧ గంట వరకు ఎండలో నిలువబెట్టి తిట్టివదలిపెట్టిరి.

౪. ముదునూరులో ౭-౩-౩౨ తేదిన శిబిరము స్థాపించినది మొదలు ప్రచారము చేయుచుండిన స్త్రీలను పోలీసువారు పలువిధములుగా దుర్భాషలాడసాగిరి. దూరప్రదేశములకు తీసికొనిపోయి విడుచుచుండిరి ౧౭-౪-౩౨ తేదిన డిప్యూటీ కలెక్టరు పోలీసువారు వచ్చినప్పుడు కొందరు స్త్రీలను అరెస్టుజేసిరి. [illegible] గార్లు హద్దుకాని స్టబలు ౧౩ సంవత్సరముల [illegible] వివాహ మాడెదననెను. ఈ స్త్రీలను పుణ్యపురుషు తీసుకొని వెళ్ళివదలిపెట్టిరి.

విపరీతచర్యలు

౨౯-౧-౩౨ తేదిన కొమ్మగ్రాండపురంలో కాట్రగడ్డ రామసీతమ్మగారిని, స్వతంత్ర దినోత్సవము జరిపినందుకు అరెస్టుజేసి ఆమెను విచారించినంత నేవు ఇంటిచుట్టు రిజర్వు కావలావుంచి లోపలివారిని పైకి, పైవారిని లోపలికి రానివ్వక బాధించి, ఆమెకు రు ౪౦౦ లు జరిమానా విధించి దానిని వసూలుజేయుటకు వెంటనే సర్కిలు ఇనస్పెక్టరు ఆమె బంగారు గాజులు తీయించుటయేగాక ఆమెకోడలు తాలూకు ౬ జతల బంగారుగాజులు కూడ బలవంతముగా తీసుకొనిపోయెను. దారింట్లోని చరాస్తి అంతా తీసికొనిపోయిరి. ఈకర్మమును కప్పుకొనుటకు తరువాత ఇలునోటీసు జేయించిరి.

౨ జాయింటు కుటుంబము తాలూకు చరాస్తిని తీసుకోగూడదని లాయర్లు చెప్పినప్పటికిని ౨౩-౨-౩౨ తేదిన మునివాడ కాపురస్థులు కొడాలి శ్రీరాములు గారిమీద రు ౧౦౦౦ లు జుర్మానా రాబట్టుకొనుటకు జాయింటు కుటుంబము తాలూకు ౩ వడ్లపురులు ఇతరచరాస్తిన్ని, బలవంతముగా పట్టుకుపోయిరి.

౩ నోటీసు చేసిన ౨ ప్రదేశములు గాక అట్టెస్టరు లేకుండగనే పోలీసువారు ముదునూరులోని ౫ ఇళ్లకు తాళములు వేసిరి

౪. ౬-౧-౩౨ తేదిన శిక్షింపబడిన పొన్నూరి వీరరాఘవ గుప్త, సందూరి వెంకటేశ్వరరావు, ఉన్నమటి నరసింహం గార్లకు జొన్నచోడి ఆహారము యివ్వవలసినదిగా బెజవాడ జాయింటు మేజస్ట్రేటుకు చెప్పిరి.

ఘార్‌వాడ్ తాలూకా సమావేశము

అరెస్టులు

శ్రీ ఫకీరుసాహెబు పంజాబు గారధ్యక్షతక్రింద, ధార్వాడ తాలూకా సమావేశము జరుపబడును. నిర్ణయములు సభవారిచే ఆమోదింపబడిన పిమ్మట శ్రీ విందాల్ గారిని ఇద్దరు వాలంటీర్లతోపాటు అరెస్టుగావించిరి. గడగ్ లో గూడ తాలూకా సమావేశము జరుపబడినది పలువురు అరెస్టయినారు.

బాలికల ఉన్నత పాఠశాల

ఒక విద్యార్థిని విజ్ఞప్తి

ఈ పాఠశాల స్థాపితమై ఇప్పటికి నాలుగు వత్సరములు గడిచి ఐదవ వత్సరము ప్రారంభించినది. అప్పటినుండి ఎందరో గృహిణులును బాలికలును, ఈ పాఠశాలవలన విద్యాలాభములను బడయుచున్నారు. ముగ్గురు బాలికలచే స్థాపితమైన ఈ పాఠశాల నేడు ... గురు బాలికలచే శోభిల్లుచున్నది. దీని స్థాపితమునకై నిజాం రాష్ట్రమండలి యెందరో ఉదారపురుషులును స్త్రీలును ధనసహాయముచేతను వాక్సహాయము చేతను కాయకష్టముల తోడు పాటుపడిరి. ఈ పాఠశాల ప్రభుత్వసహాయము లేక మహాశయుల యొక్క చందాలపయిననే ఆధారపడియున్నది. దీనికి పూర్వము శ్రీమతి అహల్యాబాయి మల్లన్నగారు అధ్యక్షురాలుగాను సులోచనాబాయిగారు కార్యదర్శినిగానుండి మూడువత్సరములు (అనగా ... ధ్యమిక తరగతి వరకు) బాగుగనే నడిపించి ... తవత్సరము ఈ పాఠశాలను కేంద్రసంఘమునకు ఒప్పజెప్పిరి. అప్పటినుండి కేంద్రసంఘమువారు ఈ పాఠశాలను జయప్రదముగా నడిపించుచున్నారు.

(ఈ పాఠశాలకై శ్రమపడు పురుష శిఖామణులలో నొకరగు శ్రీ. మా. హనుమంతరావుగారు ముఖ్యులు వీరు పడు శ్రమ వర్ణనాతీతము వీరు దీనికి ద్రవ్యసహాయము చేయుటయేకాక ఇతరులను ప్రోత్సాహించి చందాలు వసూలుచేయుచుందురు. అంతయేకాదు తమ స్వకార్యము లవిడిచి తమయొక్క అమూల్యమయిన కాలమును మాకొరకై ప్రతినిత్యము ఒక గంటకాలము వినియోగించి వారియొక్క ఆంధ్రపాండిత్యము మాకలవడజేయుట మాయొక్క భాగ్యమే యనవచ్చును. శ్రీ. వ. నరసింహారావుగారు కూడ తామే స్వయముగా పాఠశాలయొక్క కార్యదర్శి భాగము వహించి సకల విధములయిన అనుకూలములు గలుగించుటయేకాక అప్పుడప్పుడు కొన్ని పాఠములను బోధించుచున్నారు. వీరుభయులకునుకూడ మేమెంతో కృతజ్ఞులము.)

విద్యావంతులైన ఉపాధ్యాయినులును ప్రధానోపాధ్యాయులును తమ అవసరము పూర్తిని స్వల్పవేతనముతో గ్రహించుచున్నారు. వారికి యావచ్ఛక్తిని వ్యయపరచి మాకు విద్య గరుపుచున్నందులకు వారికకూడ మేమెంతో కృతజ్ఞరాండ్రము.

ఇట్టి విశాలమయిన నిజాంరాష్ట్రమందు మాయట్టి స్త్రీల విద్యకై యెట్టి సదుపాయములు లేని తరి పెక్కండ్రు దేశాభిమానముగల నాయికులు ఒయలుజేరి దీనిని స్థాపించుటయు ఆంధ్రము ద్వారనే విద్యగరపుటయు మాలో అనేకులకు ఎన్నికకన్న మేద చెందదగిన విషయమైనది. ఎందరో గృహిణులు పెద్దవారయిన బాలికలు పగటిపూట తమ కాలమును వ్యర్థపరుపజాలక ఈ పాఠశాలకు వచ్చుటకై కుతూహలురై యున్నారు. కాని వారలా దవ్వునుండి నారీమణులు వచ్చుటకు వసతిలేకయున్నది. వలనన వారు వచ్చుటకు మా ... మేకాక దుర్మార్గులచూపులకు కొంతజంకుచున్నారు. ఇట్టి వారికి బస్సుయిన చక్కగామున్నదైన యున్న గొండల పెక్కండ్రు విద్యాలాభము పొందుదురని నానమ్మకము. కాని ప్రస్తుతము ఆర్థిక యిబ్బందికై దీనికై యేర్పాటు చేయలేదని తెలంచెద.

మన భారతదేశమందు నాల్గవ పట్టణమై వాసికెక్కి భాగ్యనగరమను నామము ధరించి ౧౦ లక్షల జనసంఖ్యకు మైగలిగియున్న ఇట్టి పట్టణమందు ధనవంతులులేరనియా లేక విద్యావంతులులేరనియా? కాదు ఎందరో విద్యావంతులు కోటీశ్వరులు దేశాభిమానులు కలరు. వారందరేకీభవించి స్త్రీవిద్యాభిమానులై నచో బాల్యావస్థలోనున్న ఈ పాఠశాలను వృద్ధిపరచి శాశ్వతమగు కళాశాలగా మార్పగలరు. మాదుడీ ప్రస్తుతము మనకందఱకు తెలిసినటువంటియు నిదర్శనము చూపెదను కర్వే మహాశయులు తమ దేశస్త్రీల విద్యాభివృద్ధికై కాయకష్టములపడి ఒక పాఠశాల స్థాపించుటయు అది యిప్పుడు భాగ్యవంతులును విద్యావంతులు నైన మహారాష్ట్రుల ధనసహాయముచే శాశ్వతమయిన కళాశాలతో ప్రత్యేక విశ్వవిద్యాలయముగా పనిచేయుచున్నది. అంతియేకాక ఇతర ప్రాంతములనుండి వచ్చు స్త్రీలకు వసతిగృహములు కూడ యేర్పాటు చేసియున్నారు. ఈ కర్వే మహాశయులే మాయొక్క ఉన్నత పాఠశాలను తమ విశ్వవిద్యాలయముతో జతపరిచి పరీక్షించి యోగ్యతా పత్రముల నొసగుటకు దయతో అంగీకరించినందులకు వారికి మేమెంతయో కృతజ్ఞులము.

ఈ పాఠశాల స్థాపితమై నాలుగు సంవత్సరములు కడచినను వసతియగు మందిరము లేకుండుట కడు విచారము. నా అభిప్రాయ మేమనగ ఇచ్చట యెందరో విద్యాధన సంపత్తి గలిగినటియు దేశాభిమానము గలిగినట్టియు మహారాష్ట్రులును ఆంధ్రులును యున్నారు. కావున మీరందరును స్త్రీవిద్యాభిమానులై తమ సోదరీమణుల నుద్ధరించుటకొరకై వారివారి శక్త్యానుసారము ధనమనోతనువులచే నీ మాటలో జేసినైనను సహాయము చేయుచు తమతమ మిత్రులను ఈవిషయములో ప్రోత్సాహ పరచియు దీనియొక్క అభివృద్ధికై తగినటువంటి ... నాప్రార్థన.

నైజాంసర్కారువారి రైల్వే ఉద్యోగుల సంఘము

తృతీయ వార్షిక సమావేశము

గత 23 న తేదీ శనివారమునాడు నైజాం రైల్వే ఉద్యోగులు, వారియధ్యక్షులగు శ్రీ వి. వి. గిరిగారి యాజమాన్యము క్రింద సమావేశమైరి. వారి కచేరీ ఆవరణము మిక్కిలి అందముగా అలంకరించబడెను. కీర్తిశేషులైన సులేమాన్ మొకరియాసగారి ప్రతిమ పూలదండలచే నలంకరింపబడి కచ్చేరీలో నొక ప్రధాన స్థానమందు కట్టబడినది. రైల్వే ఉద్యోగులందరు మిక్కిలి ఉత్సాహపూరితులై యుండిరి. మ॥ రా॥రా॥ శ్రీ గిరి, గురుస్వామి. డి. కె. రావుగార్లు ముందువచ్చుచుండ సంకీర్తనము చేయుచు వారు వచ్చిరి. అనేకరకముల పుష్పములచ్చరించి, వారు ఊరేగుచు, ... చూచువారలకు కన్నులపండువు చేయుచుండిరి. వారు ఊరేగుచు 4-45 గంటలకు వారు రంగయ్యగారి ఆవరణముచేరిరి. అక్కడనే వారు సమావేశము కావలసినచోటు. ఆస్థానమంతయు అలంకరించబడెను.

సభ సరిగా ఉదయం 8-30 గంటలకు ప్రారంభమాయెను. అధ్యక్షుడు కార్యదర్శిని సంవత్సర రిపోర్టును తెమ్మనగా వారు అట్లుచేసిరి. ఈసంఘము ప్రతిసంవత్సరము అభివృద్ధిచెందుచున్నది. మెంబర్లసంఖ్య పెరుగుచున్నట్లే, ఈసంఘమునకు కొన్ని యిబ్బందులుకూడ కలవు కాని ఆ యిబ్బందులన్నియు ఈసంఘము జయించుచున్నదని నుడివి కార్యదర్శి రిపోర్టును సంతోషపరిచెను.

ద్రవ్యవిషయమై ఈ సంఘము మిక్కిలి ... ... తీసివేయగా 1932 వ సంవత్సరమునాటి ... 8, (కల్దార్లు) వారి యు రు. 2,133 (హాలీ)

ఈసంవత్సరము ఈ సంఘము ... 23 సార్లు సమావేశమైరి. ... గురించి కొన్ని ముఖ్యమైన తీర్మానములు ... సెంట్రల్ కౌన్సిలు 35 ... ముఖ్యాంశములను ... సంఘమునకు ... ఒక పత్రిక ... 300 ... కలవు.

... [illegible] ...

అధ్యక్షుడు ... [illegible] ... 20 ... [illegible] ...

... [illegible] ...

1 ... [illegible] ...

2 ... [illegible] ...

3. ... [illegible] ...

4. ... [illegible] ...

5. ... [illegible] ...

... 1934-35 సంవత్సరమునకు ఉద్యోగులుగా ఎన్నుకొనబడిరి.

మ॥ రా॥ రా॥ ... వి. వి. గిరిగారు అధ్యక్షులు. డి. కె. ... [illegible] ... స్వామి. ... [illegible] ...

అధ్యక్షుడు ... [illegible] ...

హిందూ ముస్లిం ... [illegible] ...

... హిందూముస్లిం ... [illegible] ... పత్రిక ... తెలుపుచున్నాము.

భారతదేశమునందలి ప్రస్తుతస్థితి

రవీంద్రనాథటాగూరుగారి [illegible]

“న్యాయముపైనను సహనముపైనను ఆధారపడి సామరస్యముతోగూడిన సమాధానమును కలుగజేయుటకు తగిన అవకాశ మిప్పుడు కలిగినది. ఇట్టి సమాధానమును కలిగించుటకు భారతీయ నాయకులును భగవదిచ్ఛవలన భారతదేశముతో సంబంధమును కలిగియున్న విదేశీయులును గూడ దూరదృష్టితోను ధైర్యస్థైర్యములతోను పనిచేయవలెను. భారతభావి కళ్యాణమే అందరికిని ముఖ్యప్రయోజనమగుటచే దీనిని బడయుటకొరకు తమ అభిప్రాయభేదములను వదలుకొని తగిన రాజ్యాంగవిధానము నేర్పరుచుటకు పూనుకొనవలెను. శాంతియుతమును సాంఘిక ఆర్థిక అభివృద్ధి సాధకము నగు రాజ్యాంగవిధాన మేర్పడవలెను. నేడు భారతదేశమున రాజకీయములలో కలవరమేర్పడినది. ఇది యింకను యిటులనే సాగుచో విభేదము లింకను చాల అధికమగును గాన అనుకూల పరిస్థితులను కలిగించుటకు ధీమంతులు చాలమంది సంసిద్ధులుగా నున్నారని నాకు గట్టి నమ్మకము కలిగినది.

దేశమునందలి పరిస్థితులు రాను రాను కిరాతకత్వము క్రిందకు మారిపోవుచున్నవి. అవి [illegible], సంశయము, ద్వేషము మున్నగునవి పెరిగిపోవుచున్నవి. [illegible] నాగరికతావిధానమును భిన్నమతములవారి ప్రతీకారములు చాల అధికమగుచున్నవి. ఈ స్థితిని వెంటనే తొలగింపనిచో అవల నెంతటి క్షేమంకరులైనను గూడ సక్రమస్థితిని కలిగింపజాలరు. ఇట్టి మతకలహములను తాత్కాలికముగా తొలగించుటవలన లాభము లేదు. కష్టము లెంత హెచ్చుగా పెంచినను భరింపవచ్చును. మనుష్యత్వ మరచిపోవుటకు గూడ నవకాశము కలదు. గాని నీతిబాహ్యములగు దుష్కార్యములవలన వ్యాపించు వ్యథ కలిగించుచో నది యెన్నటికిని తొలగదు. ప్రపంచమునందంతటను గూడ ఆర్థిక దుస్థితి కలుగుటవలన దానిని సహింపవచ్చును. గాని అన్యాయకరములగు నత్యాచారములవలన మానవ సౌభ్రాత్రబంధములు పూర్తిగా తెగిపోవును గాన మానవచరిత్రను కాపాడగోరువారు వీటి కెన్నడును గూడ నవకాశ మియ్యగూడదు. ఇండియాలో పాలకులకును పాలితులకును నైతిక సంబంధము చెడిపోవుటచే కలిగిన దారుణమగు దుస్థితి నానాటికి దుర్భరమగుచుండుటయే గాక చాల అసహ్యకరముగా గూడ కనబడుచున్నది. దీనివలన దేశము కేవలము కిరాతస్థితికి పాలగు సూచనలు కనబడుచున్నవి.” అని రవీంద్రనాథటాగూరుగారు ప్రకటించిరి.

గద్వాల మహారాణిగారు

తిరుపతి సందర్శనము

తిరుపతి, జూలై ౨౦:—

గద్వాల మహారాణిగారు శ్రీమతి ఆదిలక్ష్మీదేవమ్మగారు, నిన్న సాయంకాలము మద్రాసునుండి నాయుడుపేట మీదుగ మోటారులో వచ్చిరి. ఆమె అనుజ కుమార్తె [illegible] లక్ష్మీదేవమ్మగారు, సోదరుడు ఎ. వాసుదేవరెడ్డిగారును [illegible]గువారు పరివారము వెంటనుండిరి. [illegible] మూరోజు లిక్కడనుండి యాత్ర ముగించుకొందురు. వీరు దక్షిణదేశమునందు రామేశ్వరం, శ్రీరంగం, నవపాషాణం, మధుర, కంచి మున్నగు యాత్రలు ముగించుకొని వచ్చిరి. మహారాణిగారు శుక్రవారంనాడు కొండయెక్కెదరు. శ్రీ వెంకటేశ్వర స్వామివారికి వేయిరూపాయలు చెల్లించి బ్రహ్మోత్సవము జరిపించెదరు. ఇక్కడనుండు వారములో మహారాణిగారు కాళహస్తికిబోయి శ్రీ కాళహస్తీశ్వర స్వామిదర్శనము చేయుదురు. మహారాణిగారు ఆకస్మికముగ వచ్చుటచే దేవాలయాధికారులు ఉచిత లాంఛనములతో సన్మానము నొసంగ వీలుకపోయినది. మహారాణిగారు తమ గ్రామములు కొన్నింటికి గూడ పోయిచూతురు. (ఆంధ్ర)

సివిలు సర్జనుహత్య

జూలై ౨౨ తేదిన పెషావరులో కెప్టెను డబ్ల్యు. జె. కోల్డుస్ట్రీంగారు ఐ. ఎం. ఎస్. లేడీరీడింగు ఆసుపత్రిలో సివిలు సర్జను నేడు వార్డులలో మామూలు ప్రకారము పోవుచుండగ, ఒక మహమ్మదీయ నౌఖరు బాకుతో పొడిచి పారిపోవ యత్నించెను. కాని అరెస్టుచేయబడెను. కెప్టెను కోల్డుస్ట్రీముగారు గాయపడి చనిపోయిరి.

ఖూనీ కేసులో “కోతి” సాక్ష్యమిచ్చుట

ఢిల్లీ సమీపమున హిస్సారు జిల్లాలో గారడీవాడొకడు తన కోతితోగూడ అడవియందు ప్రయాణము చేయుచు కొంతదూరము వెళ్ళగా దొంగలు వచ్చి వానిని చంపి శవమును భూమిలో పాతిపెట్టి వెళ్ళిపోయిరి. కోతి వారి వెన్వెంటనే యూరియందు ప్రవేశించెను. గ్రామాధికారివద్దకు వెళ్ళి అతనిని తనవెంట తీసుకొని అడవిలోనికి వెళ్లెను. అక్కడ గ్రామాధికారి శవమును పైకితీసి మరల గ్రామమునకు వచ్చెను. కోతి హంతకుని గుర్తుపట్టి వానిని కొరకవచ్చెను. అంత గ్రామాధికారి కోతిని హంతకుని పోలీసువారికి ఒప్పగించెను. పోలీసువారు కోతినిగూడ తమ స్వాధీనమునందే యుంచుకొని విచారించుచున్నారు.

న్యాయశాస్త్రమునకు సంఘముతో సంబంధము

సర్ తేజ్ బహద్దూర్ సప్రూగారి యుపన్యాసము

సర్ తేజ్ బహద్దర్ సప్రూగారు గత బుధవారము సాయంకాలము న్యాయవాదులయొక్క విధులనుగురించియు వారికి సంఘముతోగల సంబంధమును గురించియు సంఘముతోగల సంబంధమును గురించియు ఉపన్యాస మొసంగిరి. హైదరాబాదువకీలు సంఘముయొక్క యాజమాన్యమున హైకోర్టు పుస్తక భాండారమునందు ఈ మహాసభ సమావేశమయ్యెను.

ప్రధానన్యాయమూర్తియొక్క ఉపన్యాసము

ప్రధానన్యాయమూర్తి సప్రూగారు హిందువులు, మహమ్మదీయులు, ఆంగ్లేయులయొక్క వ్యవహారశాస్త్రములు బాగుగా తెలిసినవారని [illegible] సర్వవేత్తలని సభవారికి విశదపరచుట అనవసరమనియు నివేదించిరి.

సప్రూగారి ఉపన్యాసము

సప్రూగారు లేచి, [illegible] దనియు, [illegible] వచ్చునటియు నుడివిరి. [illegible] లు నిజమైన [illegible] వారలుగానుండిరనిరి.

సాధారణముగా న్యాయమూర్తిని [illegible] తన వలలో వేసుకొనగలిగిన న్యాయవాది మిక్కిలి ఘనుడని ప్రజల అభిప్రాయము. న్యాయవాదియొక్క సరియైనపని [illegible]నియు, చట్టము చట్టముచేసినవానియొక్క అధీనములో లేదనియు, ప్రపంచచట్టములు మిక్కిలి మార్పుచెందినవనియు సప్రూగారు వాక్రుచ్చిరి.

తరువాత సప్రూగారు ఆంగ్లేయులయొక్క చట్టములనుగురించి ఉపన్యసించిరి. ఇంగ్లీషువారు, ఇతర యూరోపుదేశస్థులవలెగాక, మార్పున కంగీకరించరు. అట్టివారైనను, వారి చట్టములు క్రమముగా మార్పుచెందుచున్నవి. ఇంగ్లీషువారు నవీనులు గనుక కొత్తపద్ధతులను స్వీకరించుచున్నారు.

ఆంగ్లేయుల శాసనాపద్ధతియొక్క అభివృద్ధి

సప్రూగారు, ఇంగ్లీషుచట్టములు మిక్కిలి అభివృద్ధి చెందినవని నుడివిరి. ప్రజలయొక్క జీవితము త్వరగా మార్పుచెందినది. శాస్త్రము అభివృద్ధి చెందినది. ప్రయాణవసతులేర్పడినవి. వ్యాపారము బాగుగా వృద్ధియైనది. వీటన్నిటితో పాటు చట్టముగూడ అభివృద్ధిచెందవలసియున్నది. కనుకనే వర్తకమునకు సంబంధించు చట్టము, పనివాండ్రయొక్క హక్కులను నిర్ణయించు చట్టములు అమలులోనికి తేబడినవి.

స్త్రీ పురుషుల సమత్వము

స్త్రీ పురుషులు సమాన హక్కుదారులని గ్రహించుటచేతనే ముఖ్యమైనమార్పులు చేయబడినవి. విక్టోరియారాణిగారికాలమున స్త్రీలకు స్వాతంత్ర్యము లేదు. కాని ఈకాలపు స్త్రీలు వారిహక్కులను పొందిరి. స్త్రీ స్వాతంత్ర్యమును వృద్ధిచేయునట్టి చట్టములు అనుదినము అమలులోనికి వచ్చుచున్న

శాసనములయొక్క ఉద్దేశ్యము.

గతశతాబ్దమునందు ఒక శాసన మహావేత్త చట్టమనగా స్వాతంత్ర్యము నభివృద్ధి చేయునది అని అర్థము చెప్పెను. [illegible] శాసనకర్తలు చట్టములు శాసించుట [illegible] అవి ప్రజలను సమ్మతించునట్టి విధానముచే పాలించుచుండెడివాడు ఇటువంటివానినే నిజమైన శాసనకర్త యనియు, ఇటువంటిదానినే నిజమైన శాసనమని [illegible]

ఇండియాలో ఆంగ్లేయులశాసనము

సప్రూగారు ఇండియాయొక్క శాసన పరిస్థితులను [illegible]లో పోల్చెను. ఇంగ్లీషువారు మొదట ఇండియాకు వచ్చినప్పుడు హిందూ మహమ్మదీయుల శాసనములవద్దనుండి కొన్నిచట్టములను స్వీకరించిరి. ఆంగ్లేయశాసనకర్తలు కొన్ని హిందూఆచారములను [illegible]. [illegible] మహావేత్త [illegible] సహగమనమును [illegible] రూపుమాపెను. హిందూవితంతువుల పునర్వివాహమును సంబంధించిన శాసనములు [illegible] ప్రారంభింపబడినవి.

హిందూదేశమున శాసనములు

[illegible] ప్రజలచే [illegible] శాసనకర్తృత్వముల [illegible] ఇంగ్లీషువారలు [illegible]. 1982 [illegible] ప్రజలు శాసించుట [illegible] హిందువులు [illegible] [illegible] గా తలంచిరి. ఇప్పటి [illegible] 3, 4 సంవత్సరములనుండి హిందువులు [illegible] సంబంధించు శాసనములను శాసించుచున్నారు. [illegible] చట్టములు సహితము మార్పుచెందినవి.

సర్ తేజ్ బహద్దర్ సప్రూగారు [illegible] హిందూదేశమునకు [illegible] అభివృద్ధి [illegible] అభిప్రాయమును [illegible] చేయవలెనని [illegible] ప్రపంచమున [illegible] నిజమైన [illegible] చుచుండవలెను.

[illegible] న్యాయమూర్తులకు [illegible] సప్రూగారు [illegible]. న్యాయమూర్తులు [illegible] న్యాయవాదులు [illegible] సమర్థించిరి.

—

కలరాజాడ్యమువలన మృతినొందుట

గతవారమున ఉస్మానాబాదులో [illegible] ఆష్టి తాలూకా మహారాష్ట్రియు కలరాచే మృతినొందెను. [illegible] గ్రామములో కూడ నిరువురు కలరాచే బాధపడుచున్నారు.

ద్వితీయ సహకారసంఘ సమావేశము

౫–౨౯ వ తేదీన మహాఘనత చెందిన నైజాంగారి రాజ్యమునందలి కర్నాటక జిల్లాలయొక్క రెండవ సహకారసంఘ సమావేశము సర్. ఆర్ఫర్. హైదరీగారిచే ఉదయము ౧౦–౩౦ గంటలకు రాయచూరియందు ప్రారంభింప బడునని తెలియుచున్నది. నగరరక్షక శాఖాధికారులును, సిటీ పోలీసు కమిషనర్‌గారును, హైదరాబాద్ కేంద్ర సహకార సంఘాధ్యక్షులునునగు రాజా బహద్దర్ వెంకట రామరెడ్డిగారు అధ్యక్షత వహించెదరు. ఒక వేయిమందివరకు ప్రతినిధులు వత్తురనిన్ని, సభలు ఆగస్టు నెల ౮, ౯ తేదీలవరకు జరుగునని యూహించ బడినది. వ్యవసాయ సంబంధమైనట్టియు వర్తక సంబంధమైనట్టియు పరికరములు సమావేశమునందు ప్రదర్శింపబడును.

శరీర వ్యాయామ సంఘము

అఖిల హిందూదేశ రైల్వే ఉద్యోగుల సంఘముయొక్క కార్యదర్శియగు వి. వి. గిరిగారును, కోలప్పగారును, శాసనసభ సభ్యులగు అర్. అర్. భాస్కరగారును ౨౮ వ తేదీ ఆదివారమున, శికింద్రాబాదులోని శరీరవ్యాయామ సంఘమునకు వేంచేసిరి. ఈ సంఘ కార్యదర్శియగు కైలాసంగారును, ఉపాధ్యక్షులగు బాజీ కృష్ణరావు బి. ఏ. బి. యల్ గారును వారిని మిక్కిలి గౌరవించిరి. ఈ సంఘసభ్యులలో [illegible] వారి శరీర పటుత్వమును ప్రదర్శించిరి. ఇక్కడకు విచ్చేసిన ప్రముఖులు మిక్కిలి ఆనందించి వెడలిపోయిరి.

హైదరాబాద్ శాసనసభకు సభ్యులను నియమించుట

రాజా ధుండిరాజ్ బహద్దర్ రాజారాయన్ బారిస్టర్‌గారు కీర్తిశేషులైన పండిత కేశవరావుగారి స్థానములో నేర్పాటు చేయబడిరి.

మహంకాళి అమ్మవారి జాతరలు

ఆదివారము, సోమవారము రెండు రోజులును, మహంకాళి అమ్మవారి జాతరలు అను మాతపూజ జరిగెను. దానిని చూచుటకై వేలకొలది యాత్రికులు చుట్టుపట్లనుండి వచ్చిరి. కాళీ అమ్మవారి దేవాలయమును, దాని సమీపమునయున్న మరి ఇతర దేవాలయములును బహుచక్కగా నలంకరింపబడెను. హిందువులు మహంకాళి అమ్మవారు ఒక శక్తి అని నమ్మిక గలవారు గనుక జీవజంతువులను అమ్మవారి సమక్షమున బలి ఇచ్చిరి. నైజాం సర్కారు రైల్వేబస్సులు ప్రయాణీకులకు మిక్కిలి సౌకర్యము నొసంగెను. ఆదివారమునాటి ఉదయం నగరమంతయు స్త్రీపురుష బాలురతో తులతూగుచు, [illegible] కర్పూరము, [illegible]లతో సౌందర్యమును [illegible].

దక్కను మానవ సేవాసంఘ సభ్యులు జీవహింసకలవని [illegible] వారి ఉపన్యాసముల వలన [illegible] యందును మరికొన్ని స్థలములయందును జీవహింస పూర్తిగా మానివేసిరి. పురజనులు జీవహింస మానవలయునని దేవస్థానాధి కారులకు అర్జీలిచ్చిరిగాని, మిగిలిన హిందువులు మాత్రమువారి పూర్వుల ఆచారప్రకారము జీవహింస జరిగితీరవలయునని పట్టుపట్టిరి. ముందు సంవత్సరమున కైనను జీవహింస పూర్తిగా మానుదురని ఆశతో నుండవచ్చును. యాత్రికులు అత్యుత్సాహముతో మతసంబంధములైన నాటకములను, సినిమాలను జూచిరి. పిల్లలు రంకుల రాటముల మీద నెక్కి ఆనందించిరి. స్త్రీలు నవీన ఆభరణములవలె చేయబడిన వస్తువులను, బొమ్మలను కొనిరి. నగర రక్షక భటులు [illegible] జాగ్రత్తగా కాపాడిరి. ఏ కల్లోలము జరుగకుండ జాతరలు శుభప్రదముగా నంతమొందించిరి. [illegible] జాతరల స్థలమునకు వేంచేసిరి.

మోటారు ప్రమాదము

నల్లగొండకు నడచు రైల్వే మోటారుబస్సు, భువనగిరి సమీపములోనుండే [illegible] పురంవద్ద ఒక బర్రెను తగిలినది. బర్రె వెంటనే మరణించినదని తెలియుచున్నది.

ఆంధ్రసారస్వతపరిషదాశయము

[illegible] ఆంధ్ర సామ్రాజ్యోత్సవమును గొండవీటియందు [illegible] సామ్రాజ్యోత్సవము జరుపవలెను.

దేశీయ [illegible] సామ్రాజ్యముల [illegible] త్రోత్సాహ [illegible]

ఆంధ్ర దేశమున బహునాయ సంవత్సరములనుండి భాషాసేవ చేయుచున్న తెలంగాణ [illegible] పరిషత్కార్య నిర్వాహకులు [illegible] నాంధ్రరాజు లనేకు లాంధ్రరాజ్యమును స్థాపించి తమ శౌర్య వైభవముల [illegible] సామ్రాజ్యం పజేసిరి. వారి పరిపాలనా కాలమున దేశస్థి యాంధ్రప్రశస్తిని సంస్మరించి [illegible] తదనుగుణముగా యత్నించుచు [illegible] ప్రాయమగు [illegible] రాజులు తేజస్సుకు [illegible] వింపజేసి నలు దిశలకు [illegible] వైభవముల [illegible] గావించిన వారి శౌర్య ధైర్యములను ధీశక్తిని [illegible] నాటకము [illegible] రెడ్డి సామ్రాజ్యోత్సవమును, ఆంధ్ర సామ్రాజ్యోత్సవమును, కొండవీటియందు [illegible] జరిపి యాంధ్రులకు [illegible] కల్పింప నాంధ్రసారస్వత పరిషత్కార్య భ్యులు సంకల్పించిరి. వారి సంకల్పమునకు [illegible] మంతులును వదాన్యులును, [illegible] నగు దేశీయులెల్లరును దోడ్పడి యీ యుత్సవముల నెరవేర్చ వేడుచున్నారము. [illegible] కవిశేఖరులు [illegible] గొండవీటియందలి రెడ్డి రాజ్యవైభవమును కన్నులకు కట్టినట్లు ద్యోతింపగల వ్యాసముల నంపియు నమరావతి యందలి యాంధ్ర రాజుల యపరిమిత పరాక్రమంబును, విద్యాభిలాషమును పరిపాలనా దక్షతను దాని రాజధానియగు [illegible] [illegible] వ్రాసియు మాప్రయత్నమును సఫలీకరింప గోరుచున్నారము. ఆహ్వాన సంఘమును నేర్పరచి [illegible] కార్యక్రమంబును ముందు దెలుపుదుము. [illegible] మావరణము మా యాంధ్రసారస్వత పరిషత్కార్యసభా సభ్యులయందు [illegible].

అయిర్లండువారు విధింపదలచిన పన్నుల చట్టము శాసన సభలో

అయిర్లండుకు పంపు [illegible] పన్నులను [illegible] గూర్చి [illegible] దొరతనమువారు డయిలుసభలో [illegible] బిల్లు ఆమోదింపబడెను. ఆబిల్లు సెనెటుసభకు పంపబడెను. సెనెటు సభవారు కొన్ని సవరణలు చేసిరి. వాటిని గూర్చి ఆలోచించుటకు నేడు మధ్యాహ్నము [illegible] డయిలుసభ జరిగెను.

“పత్రికలమీద స్టాంపు డ్యూటీని వేయుటకు దొరతనమువారి కధికారము యుండవలెను.” అని మరియు [illegible] సెనెటువారు సగా చించిరి దొరతనము వారిందుల కంగీకరింపరని డయిలు సభలో శివెలెరాగారు తెలిపిరి.

“విర్లండు ప్రతినిధులు అటావాసభలో [illegible] నిరి. రాజుగారికి పంపబడిన సద్భావసూచకమగు సందేశమును అయిర్లండు ప్రతినిధులుగూడ నామోదించిరి. కావున [illegible] దీనినిగూర్చి తెలిపిన అభిప్రాయమును [illegible] రద్దుపరచుకొనిరి. [illegible] రాజుగారికి [illegible] సందేశమును పంపగోరినందున [illegible] [illegible] [illegible] సందేశములు [illegible] [illegible] సందేశము నామోదించిరి. [illegible] [illegible] [illegible]

[illegible] సభవారి సూచనలను డయిలు సభవారు [illegible]. కాని బిల్లు చట్టమైనది.

లార్డు వెల్లింగ్టన్‌గారి ప్రతిమను చెఱుప ప్రయత్నించుట

నిరువురు వాలంటీర్లు అరెస్టు చేయబడిరి.

[illegible], జూలై 25. మౌంటురోడ్డు మీదనున్న లార్డు వెల్లింగ్టన్‌గారి ప్రతిమను చెఱుప నిరువురు వాలంటీర్లు ప్రయత్నించిరి. వారిరువురను [illegible] కమిషనర్ ఆఫీసుకు తీసికొనిపోయి అంచుచుండిరి.

రెడ్డి హాస్టల్ వార్షికోత్సవము

అయ్యా,

రెడ్డిహాస్టలుయొక్క వార్షికోత్సవము. [illegible] మెహర్ ౧౩౪౭ ఫసలి ఆది-సోమ-వారము [illegible] హైదరాబాదు రెసిడెన్సీ బజారులోని రెడ్డిహాస్టలు భవనమందు జరుపబడును. [illegible] తేదీ సాయంకాలము ౫ గంటలకు సభ ప్రారంభమగును

నవ్వాబ్ లుత్ఫుద్దౌలా బహద్దరు గారు

అగ్రాసనాధిపత్యము వహింతురు. కావున తాము తప్పక విచ్చేయగలరని ప్రార్థన.

ఇట్లు
రాజా వేంకటరామారెడ్డి బహద్దర్
ఓ. బి. ఇ.
కార్యదర్శి

కార్యక్రమము

[illegible] మెహర్ ౧౩౪౭ ఫసలి. సాయంత్రము ౫– గంటలనుండి

౧ అధ్యక్షుని యెన్నిక.
౨ ప్రార్థన
౩ సంవత్సర నివేదిక చదువుట. కార్యదర్శిగారు
౪ అధ్యక్షుల [illegible] ఉపన్యాసము.
౫ విద్యార్థులకు బహుమానముల నిచ్చుట.
౬ అధ్యక్షుల ఉపసంహారోపన్యాసము.
౭ కృతజ్ఞత. కార్యదర్శిగారు.
౮ విద్యార్థుల నాటక ప్రదర్శనములు.

[illegible] మెహర్ ౧౩౪౭ ఫసలి. ౫ గంటలనుండి

౧ [illegible] సంఘముయొక్క క్రొత్త ఎన్నికలు,
౨ రెడ్డిజన సంఘముయొక్క నిబంధనలలో మార్పుల చేయువారి సూచనల ఆలోచించుట. మార్పులు సూచించువారు తమ సూచనలను ఒకదినము ముందు కార్యదర్శికి తెలుపవలెను.
3 సంఘాభివృద్ధి కవసరమగు విషయము లాలోచించుట.
౪ విందు, (రాత్రికి)

గోలకొండ పత్రిక

[illegible]

బుధవారము

జాగీరు ప్రజల విద్య

నిజాము రాష్ట్రములో దాదాపు మూడింట ఒకభాగము, జాగీరులు, సమస్థానములు, ఎస్టేట్లు, పాయగాలు, సర్ఫేకాసు మున్నగు వానివలన ఆక్రమింపబడియున్నది. ఈ భాగములందు నివసించు ప్రజలకు దీవాని (తక్కిన రాష్ట్ర భాగము)లోవలె విద్యాసౌకర్యములు లేవనియు, ఆ ప్రజలకుకూడ తగిన విద్యానుకూలములను ప్రభుత్వమువారు కలిగించవలెననియు, ప్రజాపతు నిజామహాసభవారు రెండుమూరులు తీర్మానము చేసియుండిన సంగతి పత్రికాపాఠకులకు తెలిసియే యున్నది.

ఆతీర్మానముల ప్రభావమువలననో, కాదు వేరుకారణమువలననో, ఎట్లయిననేమి మన విద్యాశాఖ (తాలీమాతు శరస్తా) నాజము గారు ఈ విషయమున శ్రద్ధవహించి, గతదీ ఆబాను నెలలో విద్యాశాఖ కార్యదర్శి (మోతమదు సర్కారెఆలి సేగే. తాలీమాతు) గారికొక ముఖ్యమగు లేఖ వ్రాసిరట! దాని సారాంశమీ క్రింద చూపబడినది.

"అనేక జాగీరుల ప్రజలు తమ గ్రామములలో పాఠశాల స్థాపింపవలసినదని కోరుచు మాకు పలుమారు దరఖాస్తులు పంపుచున్నారు. ప్రభుత్వము వారు తమప్రజల విద్యాభివృద్ధిని తమ కర్తవ్యముగా భావించి అపారమగు ధనమును వ్యయము చేయుచున్నారు. కాని వ్యయమగు ధనమును బట్టిచూచినచో చదువుకొనిన వారిసంఖ్య చూచినట్లయినచో చాలతక్కువగా కనబడుచున్నది దీనికి కారణము ఏమని విచారించగా, జాగీరులలోని ప్రజల విద్యాస్థితి హీనముగా నున్నది. కాక ఆ జాగీర్గ్రామములలో కూడ దీవానీయిలాకాలోవలె విద్యాసౌకర్యము లేర్పరిచిన యెడల మన రాష్ట్రములో కూడ చదువుకొనిన వారిసంఖ్య నాల్గవరాష్ట్రములలో నున్నంత హెచ్చుగా గాకపోయిన నను, హిందూ దేశములోని దేశీయ రాజ్యములతో నైనను సమానము కాగలదు. రాష్ట్రములోకొంత భాగము వారు విద్యావంతులగుచుండ తక్కినవారు మూర్ఖులై యుండుట ఏమాత్రము కోరదగినది కాదు. కనుక జాగీరుల లోని ప్రజలవిద్యావిషయము ముఖ్యముగా గమనింపదగినదై యున్నది.

కాని, ఇదియెట్లు సాధ్యము. జాగీరులలోని విద్యావిషయము మాదీవానీ యిలాకాలోని విద్యాశాఖవారి పరామర్శకు లోబడియుండినగాని సాధ్యముకాదు.

జాగీరుయిలాకాలోని పోలీసు ఏర్పాటులను గూర్చి మహాఘనత వహించిన మన ప్రభువుగారు నిజాం సర్కారు [illegible] ఫర్మానా ద్వారా ఆజ్ఞ యిచ్చియుండిరి. దేనినగా, జాగీరుదారులనుండి వారిగ్రామముల పోలీసు పరిపాలన మునకు గాను నిర్ణయింపబడిన మొత్తమును దీవానీ యిలాకా పోలీసుశాఖాధ్యక్షునకు పంపుటయుండ

[illegible]

చిది కనుకముందాప్రకారము జరుగ వలయును. ప్రజలఆస్తిని రక్షించువిషయములో [illegible] ఏర్పా టు ఎట్లో జాగీరు ప్రజల శారీరిక మానసికాభివృద్ధికి ముఖ్యాధారమగు విద్యావిషయముకూడ ఇట్టి ఏర్పాటులు చేయుట మంచిదని. కనుక దీవానీ యిలాకాలో ప్రభుత్వమువారు విద్యకొరకు మొత్తమువిూద తమ ఆదాయములో ఏభాగము ఖర్చుచేయుచున్నారో అంతే భాగము జాగీరుదారులుకూడ ప్రత్యేకించవలయును. ఈ ప్రత్యేక ద్రవ్యమును తాలీమాతు నాజమునకు వశపరుపవలయును. దీవానీయిలాకా సంవత్సరపు ఆదాయము [illegible]కోట్ల ఎనబదిమి తొమ్మిదిలక్షల రూపాయిలు. దీనిలో ఇరువదిరెండులక్షల కంటె మించి విద్యకై వ్యయమగుచున్నది. అనగా ఎనిమిదిలో ఒక బవభాగము ౧/౮. కనుక ఈ లెక్కననుసరించి జాగీరుల ఆదాయములోనుండి నైకము విడదీసి తాలీమాతు నాజము సేర ఖజానా అమిరాలో నిలువయుంచవలయును ఈ ప్రకారము నిలువఉంచుట వలయునగా పోలీసు శాఖవలె ఇంతేయని మొత్తమునునిర్ణయించుట విద్యాశాఖ విషయములో పనికిరాదు. దీని అవసరములు ఎన్నియో వృద్ధియగుచుండును క్రొత్తస్థలములలో పాఠశాలలు, ఇంకను ఉన్నట్టి విద్యాభివృద్ధికై వేతనము ప్రస్తుతమున్న పాఠశాలల దర్జాను హెచ్చుచేయుట మొదలగునవి ఎన్నియోయుండగలవు.

ఇప్పుడు జాగీరు ఇలాకాలోనున్న పాఠశాలలన్నిని ప్రభుత్వమువారి విద్యాశాఖ వారు వశపరచుకొని పైనజెప్పిన ఫండునుండి వానిని జరుపవలయును. ప్రభుత్వమువారి విద్యాశాఖ యొక్క ఆలోచనాభికారిగా (Educationl Advices) నుండిన [illegible] మెహన్యాగారుకూడ ఈ విషయము [illegible] అభిప్రాయ మిచ్చియుండిరి.

జాగీరులందలి ఇప్పటి విద్యాస్థితి ప్రభుత్వమువారి శ్రద్ధ నాకర్షింపదగియున్నది. తమ రాష్ట్రములోని ఇంత విశాలభాగమందలి ప్రజల విద్యావసరములను ఏప్రభుత్వమునునిర్లక్ష్యభావముతో చూడగూడదు. వీనిలో ఎన్నియో గొప్ప బస్తీలు గ్రామములు కలవు. ఏయే గ్రామములోను బస్తీలలోను విద్య పెరుగుటకు తక్కువగా నున్నదో అవి దేశమునకు అపాయకరములు. ప్రారంభవిద్యకొరకు మాత్రము, జాగీరులలోని విద్యావ్యాప్తి దీవానీ ఇలాకాలోని స్థితికంటె తక్కువగా ఉండగూడదు.

మేము ఇదివరకు మా ఆదాయముపై నూటికి రెండురూపాయిలచొప్పున జాగీర్దారు కాలేజీకై యిచ్చుచున్నాముకదాయని జాగీర్దారులు ఆక్షేపణ చెప్పుకొనవలెనేమో కాని ఆరెండు రూపాయిలు జాగీర్దారుల సంతానముయొక్క విద్యకొరకుగాని జాగీరుప్రజల విద్యకొరకుగాదు, కనుక అట్టి ఆక్షేపణము ఆదరింపదగినదికాదు;

పై యంశములను గ్రహించినమీదట జాగీరుల లోని ప్రజలకొరకు పాఠశాల స్థాపించుట అత్యావశ్యకమని తమరును అంగీకరించగలరు. ఏలయనగా ఇతర రాష్ట్రములలోకంటె మన రాష్ట్రమునందు చదువు వచ్చినవారిసంఖ్య తక్కువగా నుండుటకు ముఖ్యకారణము జాగీరు గ్రామములలోని ప్రజలకు చదువు లేకపోవుటయే యైయున్నది. కనుక దేశములోని ప్రజల విద్యపైనభిమానము వహించి పైసూచనను అంగీకరింప ప్రభుత్వమువారిని గోరుచున్నాము.

తాలీమాతు నాజముగారి యీలేఖను ప్రభుత్వమువారు (౧, జాగీర్దారు కాలేజి ప్రిన్సిపాలు గారికి పంపి కాలేజి బోర్డు (పాలకసంఘము) వారి యభిప్రాయము కొరకును (౨) జాగీర్దారుల సంఘముయొక్క అధ్యక్షునకు సంఘాభిప్రాయము తెలుపవలసినదనియును పంపిరి.

స్థానికవార్తలు

గౌరవనీయులగు రెసిడెంటుగారు

హైదరాబాదు రెసిడెంటుగారు 1-8-32 సోమవారము సాయంత్రము ఉదకమండలమును విడిచి మైసూరువచ్చెదరు. మైసూరును 15 గంటలకు విడిచి 2-8-32 మంగళవారము 20-30 గంటలకు సికింద్రాబాదు చేరెదరు వారు బొలారం రెసిడెన్సీలో ఉండెదరు

భార్యభర్తకు విషము పెట్టుట

జూలై 12 వ తేదీ లాల్‌దరవాజ కాపురస్థుడగు రామ్‌జీఅను నొకకాసాయివాడు మధ్యాహ్నమువేళ భోజనముకొరకు యింటికివచ్చెను 16 సంవత్సరములవయస్సుగల లక్ష్మిఅనునతనిభార్య వడ్డింపగా అందులో విషమున్నదని అతడు అనుమానపడెను. అతడువిచారింపగా అతనిభార్య తానేమియు ఎరుగనని నిరాకరించెను అంతట అతడు మిక్కిలి కోపముతో ఆమెను తీవ్రముగా దండించెను. పోలీసువారు వెంటనేవచ్చి ఆహారములో విషమున్నదని నిశ్చయించి, భార్యభర్తలను అరెస్టుచేసిరి. విచారణలు జరుగుచున్నవి.

లేబర్‌నాయకులు ఖాదీస్టోర్సును జూచుట

మ॥ రా॥ రా॥ శ్రీ వి వి గిరి, ఆర్ ఆర్ బాక్లే వి ఆర్ కౌలప్పగార్లు సికింద్రాబాదులోనున్న లక్ష్మీఖద్దరు స్టోర్సునకు వేంచేసిరి స్టోర్సులోనున్న శ్రీ సి. రామారావుగారు వారిని మిక్కిలి గౌరవించిరి అస్టోర్సు రైల్వే ఉద్యోగులచేత యాజమాన్యము చేయబడుచున్నది ఇదివిని వచ్చినవారు మిగులసంతసించిరి

మార్పులు

మ॥రా॥రా॥ శ్రీ నారాయణరెడ్డిగారు కరీంనగర్ జిల్లా పోలీసు సూపరింటెండెంటుగాను, గులాంహుస్సేన్ అలీసాహెబుగారు పర్భణి జిల్లా పోలీసు సూపరింటెండెంటు గాను మహమ్మదలీ ఖాజా బ్రాంసన్‌గారు ఉస్మానాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంటుగాను, సుద్కరాన్ సింగ్‌గారు బీడ్‌జిల్లా జాయింటు సూపరింటెండెంటుగాను, యూసఫ్ అలీహుస్సేన్‌గారు నాందేడుజిల్లా జాయింటు సూపరింటెండెంటుగాను, మౌల్వీమహమ్మద్ మొయినుద్దీన్ బి. ఏ బి. టిగారు బీదరుజిల్లా విద్యాశాఖాసూపరింటెండెంటుగాను, మౌల్వీకరీమ్ అహమ్మద్‌ఖాన్ బి. ఏ. బి. టిగారు గుల్బర్గాజిల్లా విద్యాశాఖాధికారిగాను, మౌల్వీఆగా మహమ్మద్‌హుస్సేన్ బి. ఏ. బి టిగారు నాందేడుజిల్లా విద్యాశాఖాధికారిగాను, మౌల్వీమేస్త్రీ మసఉద్‌సాహెబ్ బ్యారిస్టర్ బి. ఏ బి. టిగారు ఉస్మానాబాద్‌జిల్లా విద్యాశాఖాధికారిగాను మౌల్వీ స్సయ్యిద్ అమీనుల్ హుస్సేన్‌గారు గుల్బర్గా జాయింటుజిల్లా జడ్జిగాను, మీర్ ముస్తఫా అలీఖాన్‌గారు హైద్రాబాద్ క్రిమినల్ కోర్టులమీద జాయింటు నాజీమ్‌గాను, మౌల్వీ మహమ్మద్ అషద్‌ఖాన్ రాయచూరునకు జాయింటు జడ్జీగాను మార్పుచేయబడిరి.

పల్లెటూరి ప్రజల నివేదనము

భువనగిరి

(స్వకీయ విలేఖరి)

ఇచ్చటి గ్రంథాలయమున కిప్పుడు కార్యదర్శులు మ ల్లావఝ్ఝల రాజగోపాలం గారు. వీరు గ్రామమునకు పురోహితులు విద్యావిషయమై యందు ఎక్కువ అభిమానము గలవారు గాన గ్రంథాలయము ల మంచి అభివృద్ధిలోనికి తేగలరని ఆశించుచున్నాము. వీరు గ్రామమునందు మంచిపలుకుబడి గలవారుగాన తమపలుకుబడిని ఇట్టిరూపమున (తమ కార్యదర్శిత్వ కాలమునందే) ఉపయోగించి ప్రజలను గ్రంథాలయముపై శ్రద్ధగలవారినిగా చేయగలరనియు ముఖ్యముగా పత్రికా పఠనమునందభిరుచి గలుగజేయ గలరనియు కోరుచున్నాము

జూలూరు

(స్వకీయవిలేఖరి)

ఇచ్చట రెండు దేవాలయములు గలవు. ఒకటి శివాలయము, రెండవది వేణుగోపాల స్వామిగుడి. ఏంటి అవది [illegible] సంవత్సరములనుండి ఈవేణుగోపాల స్వామిగుడి సక్రమ పూజార్చనలు లేక పాడుబడియుండెను [illegible] ఈదేవుని విషయమై [illegible] ఉత్సవము సల్పవారు [illegible] గుడిపై [illegible] [illegible] రైతులు [illegible] ప్రజ [illegible] [illegible] అభివృద్ధికి తేగలరని [illegible]

రఘునాథపురము

(స్వకీయవిలేఖరి)

శివకోటి మహోత్సవము

ఇది [illegible] మార్గమునకు [illegible] గ్రామము ఇచ్చట [illegible] నాలుగుమాసముల [illegible] కోటి [illegible] స్వయముగా వ్రాయుచు కోటిపూర్తి [illegible] [illegible] [illegible] శ్రీ [illegible] బాలయ్య గారు [illegible] [illegible] [illegible] నిత్యము [illegible] జరిగెను.

ములకనూరు

(ఒక విలేఖరి)

ఈ గ్రామము [illegible] కరీంనగరు జిల్లాలో చేరినది. [illegible] లోకల్ ఫండు పాఠశాల [illegible] [illegible] ఒక [illegible] [illegible] [illegible] [illegible] అంధ్రప్రచారకుల

గు శ్రీయుత ఉన్నవ వెంకటరామయ్య గారు ప్రోత్సాహ మొసగుచున్నారు. ప్రస్తుతము గ్రామ ప్రముఖులు పలాంతరమునకు వెడలుటచే గ్రంథాలయ స్థాపనమునకై విలంబము గలుగు [illegible] ముందు ఫలప్రదమగునని నమ్మెదను.

దీనితో పాటు స్థానిక వర్తకుల కూడ వర్తకసంఘము నెలకొల్పుట శ్రేయస్కరము. ఈవిషయమున వారు బాగుగ నాలోచింతురని [illegible] గాక!

మానకొండూరు

(విలేఖరి)

ఈ గ్రామ వాస్తవ్యులగు మాదుగు [illegible] ఆంధ్రజన కేంద్ర సంఘము (హైదరాబాదు) వారికి క్రిందివిధముగా విజ్ఞాపించు కొనుచున్నారు —

అయ్యా,

కరీంనగరు జిల్లా మానకొండూరు మాదుగుల యొక్క మొదలు [illegible] బల్వలకను సర్కారు నుంచి మంజూరిచేయించండి. మరియు [illegible] విషయము మాకు [illegible] యొక్క కష్టములు యావత్తు మీకు తెలిసియే యుండెను ప్రస్తుతము మాకు తగు జవాబు వ్రాయుటకు [illegible] టకట్లు పంపుచున్నాము, [illegible] [illegible] మొదలగు [illegible] [illegible] [illegible] [illegible] ప్రత్యుత్తరము నకు ఎదురుచూచుచున్నాము

[illegible]
[illegible] పల్లి [illegible]
[illegible]
పెద్ద మాదిగలు

[illegible] పల్లి [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

గ్రామవాసులకు ఈ [illegible] [illegible] పోలీసు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

కేంద్ర సంఘ కార్యదర్శులు.

తా॥ దేవరకొండ
తహశీలుదారుగారు

ఈ తాలూకా తహశీలుదారగు [illegible] సాహెబు గారు యీ తాలూకాకు వచ్చి రెండు సంవత్సరము లగుచున్నది. వీరికి పూర్వము యీ తాలూకా మిక్కిలి గందరగోళముగనుండెను అనగా పోలీసు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] స్వయంగా గ్రామములకు వచ్చి [illegible] [illegible]

టు జిల్లా అధికారివద్దకు పంపుచుందురు. యెల్లప్పటికి యిదేస్థితి వచ్చినచో యీ తాలూకాకు [illegible] [illegible] [illegible] అప్పట్లో [illegible] సాహెబు గారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భూములు నమ్మకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తాలూకా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

సర్వేసుకార్లు

నల్లగొండనుండి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

హిందూదేశములో విశ్వవిద్యాలయ శిక్ష

మదరాసు, జూలై 21:—

డాక్టర్. డి. బి. డె గారి అధ్యక్షత క్రిందనిన్న సాయంకాలము చెన్నరాజధాని కళాశాలలో జరిగిన సభయందు సర్, శి. పి. రేగారు గంభీరోపన్యాసమొసగిరి రేగారు చదువుకొన్న వయస్కులెల్లరు వర్తకపు విషయములయందు పరిశ్రమ చేయవలయునని వక్కాణించిరి.

రామస్వామి నాయుడుగారు విశ్వవిద్యాలయశిక్ష చాలమందికి ఉపకారముకన్న ఎక్కువ చెడ్డ చేయునని వివాహించిరి గ్రంధములచ్చగుటచేత విద్యార్థులు ఉపన్యాసకులొసంగు ఉపన్యాసములు వినవలసిన అగత్యము లేదని రేగారు నుడివిరి.

తెలవాళ విశ్వవిద్యాలయశిక్ష లేకయే అబ్రహాంలింకలన్, మాక్డొనాల్డు, స్నోడెన్ వెడ్జివుడ్ బెన్ను గార్లు మొదలైనవారు మహావేత్తలైనారని రేగారు చెప్పిరి.

రేగారు నిజముగా విశ్వవిద్యాలయ శిక్షపై ఇష్టములేనివారుకారు ఉద్యోగములు సాధించుటకై విశ్వవిద్యాలయ పరీక్షలయందుత్తీర్ణులగుట వారికిమిక్కిలి సహింపరానిదిగా నుండెను జన్మభూమియందలి భక్తిశ్రద్ధలు కలిగియుంచుట యందును ఆత్మశిక్షయందును మహాత్మాగాంధిగారు సామాన్యపు ఇంగ్లీషువారిని మించియుండెను గ్రాడ్యుయేట్లు అధికులగుటచేత వారివిలువ తగ్గిపోయినది వ్యాపారమునందు మంచి సంపాదించు సాధనకలవు. మాయవారి కోటీశ్వరులు ఇంగ్లీషు చదువుకొనలేదు. అటువంటివర్తకులు గ్రాడ్యుయేట్లను గుమాస్తాలుగా- ఏర్పరచుకొనుచున్నారు కనుక విశ్వవిద్యాలయశిక్షయందు ద్రవ్యము, కాలమువ్యయమగుచున్నది

శాస్త్రముచదివిన గ్రాడ్యుయేట్లు ఏక్రొత్త వ్యాపారము ప్రారంభింపలేరు. అట్లు చేసినవారు నిజముగా శాస్త్రమేమియు తెలియనివారు. విశ్వవిద్యాలయ శిక్షవలన స్వతంత్రబుద్ధి క్షీణించి ఒకరిక్రింద నౌకరిచేయవలెననియే బుద్ధిపోవునని చెప్పి రేగారు ఉపన్యాసము ముగించిరి

చీట్ల ఆటలో భార్యను గోల్పోవుట

ఒకసరస్వతుడగు కాపు మకేమొక వాడుకతో చీట్లుఆడి పందెములో [illegible] త్రవ్యము వస్త్రము లు కోల్పోయి తనభార్యను కంచాను పెట్టి ఓడిపోయెను [illegible] తాను గెలుచుకున్న స్త్రీని [illegible] [illegible] వాడు ఆమాయ [illegible] పాడిచి [illegible]

ప్రతిమకిచ్చిన కన్నులు [illegible]

[illegible] ఒక చర్చిలో ప్రార్థనచేయుచుండగా, [illegible] తాను ఒక [illegible] కన్నులు కనబడుటచే చూచినానని చెప్పగా [illegible] [illegible] ఆరోగ్యముకొరకై ప్రార్థనచేయ [illegible] క్రమముగా ఆతడు ఆరోగ్యవంతుడాయెను

సిగరెట్టు త్రాగినందుకు శిక్ష

[illegible] స్త్రీలు ఒకచేతసిగరెట్టు త్రాగుచు-ఒకమొకచేతితో [illegible] 30 రోజుల శిక్షను [illegible] లూనియాన శాసనసభను చట్టముచేయుమని కోరెను. స్త్రీలు తమస్వంత మోటారులలో కూడ సిగరెట్టు త్రాగరాదు.

రష్యాలో గోధుమ బొచ్చుతీయుటకు క్రొత్త పద్ధతి

రష్యాలో గొర్రెలకు బొచ్చుతీయవలెనన్న లోహములతో తయారుచేయబడిన ఉప్పును-వాటికి పెట్టిన లోపలనర ముల పట్టువదలి పైరోమమంతయు రాలిపోవును. ఇది ఇతర దేశస్థులకు తెలియని క్రొత్త పద్ధతి.

స్త్రీని చెరిచిన నేరము

ఇద్దరు మోపలాలమీద కేసు

కాలికట్టు, జూలై 18 —

20 సం॥ వయస్సుగల మానుతమ్మ అను మోపలాయువతిని చెరిచిన నేరమునకు ఇద్దరు మోపలాలు చార్జిచేయబడిరి తీర్పునకు సలహానిచ్చువారిలో యిద్దరు ముద్దాయీలు స్త్రీని బలవంతపరచిరేకాని నేరేమియు చేయలేదని తలంచిరి, ఇంకొకరు ముద్దాయీలు నిర్దోషులని అభిప్రాయపడిరి. నాల్గవవారు ముద్దాయీలు స్త్రీని బలవంతపరచి, అక్రమముగా చెరచిరని తలంచిరి సెషన్సుజడ్జిగారు 21 వ తేది తీర్పు చెప్పుదురు.

పండిత నెహ్రూగారి ఎక్సురేపరీక్ష

ఇంకను జ్వరము వచ్చుచున్నది

కలకత్తా, జూలై 21.—

డెహరదూనునుండి పండితజవహరిలాలు నెహ్రూగారు 18 వ తేది రాత్రి మసూరీనుండి తిరిగివచ్చిరి వారిఊపిరితిత్తుల ఎక్సురేపరీక్ష ఫలితము రహస్యముగ నుంచబడెను పండితుని శ్రీప్రెసు ప్రతినిధి ప్రశ్నింపగా ,,ఇపుడు నెమ్మదిగనే యున్నది, కాని యింకను జ్వరము వచ్చుచున్నది'' అని తెలిపిరి, వారు చిక్కియున్నను ఉత్సాహకరముగనే యున్నారు

అహమ్మదాబాదులో 80 అరెస్టులు

కాంగ్రెస్ కార్యాలయముపై దాడి

జనవరినెలనుండి ప్రభుత్వమువారి వశమునన్ను కాంగ్రెసు కార్యాలయముపై 23 కాంగ్రెసు సైనికులుగల కండువాట్లు దాడి చేసెను కాంగ్రెస్ కార్యాలయావరణము వద్దను కాంగ్రెసు సైనికులు రాగా అచ్చట ఉదయమునుండి సిద్ధముగానున్న పోలీసులు బలప్రయోగము చే వారిని చెదరగొట్టినను, బడితె పట్టుకొనియుండిన యొక కాంగ్రెసు సైనికుడు ఆవరణము చుట్టునున్న ప్రాకారము [illegible] కాంగ్రెసు సైనికులందరు అరెస్టుచేయబడిరి. అనంతరము రోడ్డుమీదనుండి కాంగ్రెస్ కార్యాలయము [illegible] బోర్డు రోడ్డుమీద [illegible] [illegible] పోలీసులు పడుచున్నారు

తరువాత 9 మంది కాంగ్రెసు సైనికులుగల మరొకజట్టు కాంగ్రెసు కార్యాలయమువరకు వెళ్లి [illegible] కాని త్రోవలోనే వారు అరెస్టుచేయబడిరి.

,,దాడి'' లో పాల్గొన్న [illegible] 10 మంది పోలీసువారు రైల్వేస్టేషనులో అరెస్టు చేసిరి [illegible] స్త్రీలు ఊరేగింపుచేసి అరెస్టయిరి

21 జూలై నాటికి మొత్తము అరెస్టులు 80.

మహాత్ముని లండను నివాసముగూర్చి యొక క్రొత్త గ్రంధము

మూరియలు లెస్టరు కన్యగారు వ్రాయుట

మదరాసు, జూలై 23:—

లండనులో బీదలు నివసించు ప్రాంతమును ,,యీస్టు ఎండు'' అనియును ధనికులు నివసించు ప్రాంతమును "వెస్టుఎండు" అనియును పిలచెదరు. మహాత్ముడు 1931 లో రౌండుటేబిలుసభనిమిత్తము లండనుకు వెళ్లినపుడు యీస్టు ఎండులో మూరియలెస్టరు కన్యగారి యాజమాన్యము క్రిందనున్న కింగ్సులేహాలులో మూడు నెలలు బసచేసిరి. దానినిగూర్చి లెస్టరు కన్యగారు "లండనులో బీద ప్రజలు గాంధిగారిపై నాశ పెట్టుకొనియున్నారు" అను నర్థమిచ్చునట్టి శీర్షికతో క్రొత్తగా నొక గ్రంధమును వ్రాసిరి. ,,అగ్రంధమును నేను ప్రకాశకుల కిచ్చితిని ఇది నెలరోజులలో గా వెలువడును."

పెషావరులో 40 అరెస్టులు జరిగెను

గత శనివారము ఉదయమున ఉత్తమజాయికి 4 మైళ్ల దూరమున నున్న సిమారిబాదా దేవస్థానమువద్ద ఎఱ్ఱచొక్కాల వారొక సభను గావింప యత్నించిరి. పోలీసులు సభ జరుపకుండ జేసి 40 మందిని అరెస్టుచేసిరి తక్కినవారు కష్టములేకుండ వెళ్లిపోయిరి

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (లిమిటెడ్)

కేంద్రస్థానము బొంబాయి

షేరులచే నిలుపు చేయబడిన పెట్టుబడి	రు 3,36,00,000
తిరిగి వాపసు యివ్వబడిన పెట్టుబడి	రు 1,68,00,000
భాగస్థులయొక్క రిజర్వుడు లైబులిటీ	రు 1,68,00,000
రిజర్వు మరియు కంటిన్జెన్సీ ఫండు	రు 70,60,000

భారతదేశమునందలి ముఖ్యపట్టణములయందంతటను దీని శాఖలుగలవు.

స్థానిక శాఖలు:— హైదరాబాదు, సికింద్రాబాదు

చాలా డిపాసిట్టులు:— హాలీ, మరియు బ్రిటిష్ చలామణీలలోగూడ ఖాతాలు తెరువబడును. ఒకే మనిషి రెండు చలామణీలలోగూడ ఖాతాలు తెరువవచ్చును.

సేవింగు బ్యాంకు డిపాసిట్లు:— హాలీ, బ్రి.శి రెండుచలామణులలోగూడ ఖాతాలు తెరువవచ్చును. హాలీకి 3½ మిత్తి బ్రి.శి కి ౩ ఇవ్వబడును. ఒకే రెండుచలామణులలోగూడ ఖాతాలు తెరువవచ్చును.

నిర్ణయమైన డిపాసిట్లు మరియు కొద్దికాలపు డిపాసిట్లు:— దీర్ఘకాలపు డిపాసిట్లను, కొలదికాలపు డిపాసిట్లను, రెండు చలామణులలోగూడ నిర్ణయమైన వడ్డీ రేట్లపైన దీసికొనబడును. వడ్డీ రేట్ల దరఖాస్తుపెట్టి తెలుసుకొనవచ్చును. హైదరాబాదు ద్రాఫ్టులు మరియు టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్సు సేరుగా హైదరాబాదునుండియే పంపబడును.

బంగారు కమ్ములు (Goldbars) ప్రభుత్వముగారి టంకశాలలో అచ్చొత్తబడిన పది తులముల మరియు అయిదుతులముల బంగారు కమ్ములు అమ్మకమునకు సిద్ధముండును

సేఫ్టికట్టడి. కట్టబడిన ప్యాకీజీలున్ను మరియు సెక్యూరిటీలు భద్రముగానుంచు బాధ్యతపై తీసికొనబడును. మరియు ఆఖరివానిపై మిత్తి తీసికొనబడును

అన్నివిధములైన బ్యాంకువ్యవహారములు జరుపబడును.

డి స్టార్ ఆఫ్ ఇండియా

ఐ. అండు జి. అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ మదరాసు

ప్రస్తుతపు అవసరములను గురించి ప్రావీణ్యముగల ఆక్చువెరి మ. రా. రా. శ్రీ. కె. బి. మాధవ, ఎం. ఎ. ఎ. ఐ. ఎ. గారొసంగిన అభిప్రాయము.

" బాహుళ్యముగు కర్షక సముదాయములకును మధ్య తరగతి జనులకును ఇన్షూరెన్సు అక్కరను సహాయము గలుగనటువంటి ఇతరపద్ధతులకు మితవ్యయము ఇన్షూరెన్సును గురించియు మరణము మొదలగు అపాయకర రక్షణపద్ధతులను గురించియు శోధనజేయవలసిన తరుణము ఆసన్నమైయున్నది. కావున డాక్టరు పరిశీలనలేక శాస్త్రీయముగు స్వల్పవ్యయ పద్ధతులతో విరివియగు ఇండస్ట్రియల్ ఇన్షూరెన్సు స్కీములను ఆచరణలోనికి తేవలసిన అవసరమున్నది.,,

స్టార్ పాలసీయే యీ అవుసరములను పూర్తిచేయుచున్నది

స్తుతము అశాస్త్రీయముగా పనిచేయు చౌకపారు ఇన్షూరెన్సు కంపెనీలు అసంఖ్యాకములుగా తామరతంపరలైలు చేరి ప్రజలను మోసముచేయుచున్నవి. గణితశాస్త్రవేత్తల (ఆక్చువెరి) యొక్క సహాయమును లేని యీకంపెనీల బారినుండి తప్పించుకొనుటకుగూడ ప్రజలకు అవుసరమైయున్నది.

గవర్నమెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఎజన్సీ షరతులు మిక్కిలి లాభదాయకములు

వివరములకు. **చీఫ్ సెక్రెటరి హనుమకొండ** వారి ఆఫీసుకు వ్రాయుము

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

[illegible] సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	4½%
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	4%
హాలీ లేక కల్దారు కరెంటుఎకౌంట్లు (జనవరినుండి జూన్‌వరకు)	3½%
కల్దార్ కరెంటు ఎకౌంట్లు (జూలైనుండి డిసెంబరువరకు)	2%

ఎకౌంట్లు ఒక్కరి పేరనే హాలీలోను కల్దారులోను తెరువ వచ్చును.

ఫిక్సెడ్ డిపాజిట్లు తీసుకొన బడును.

రేట్ల వివరములు. బ్యాంకునందు తెలుసుకొన వచ్చును

బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

డి. యస్. శాస్త్రి ఎం. ఏ. సర్ట్. ఎ. ఐ. బి. సెక్రటరీ | ఎన్. ఎమ్. ఎన్. [illegible] ఏజంటు

కార్డు ఖుబూలియతులు ప్రామిసరీనోట్లు

అనుకూలమగు షరతులు

క్రొత్త పద్ధతులు, మొదలగు నిబంధనలచే తయారు చేసియున్నాము. ప్రతులు మిగులుటలేదు. ఆలస్యముచేసిన దొరకనేరవు. ధరలు తగ్గించియున్నాము. ౧౦౦ కి రు ౨ లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు.

శ్రీకృష్ణాభవను హోటలు

ఆబిడ్ బిల్డింగు హైదరాబాదు

ఇచ్చట మంచి భోజనము [illegible] అభిరుచికి తగ్గ ఫలాహారములు దొరుకును, ప్రయాణీకులకు సౌకర్యములుగలవు, [illegible]

గలదు. కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

Sree Krishna Bhavan Hotel

భగవతీ లాల్ నారాయణజీ అత్తరు వ్యాపారము

సుల్తాన్ బజారు హైదరాబాదు

మావద్ద అన్ని విధములైన స్వదేశీ విదేశీ అత్తరులు తైలములు అగరుబత్తీలు, సంకుమపువ్వు సాయిసబ్బులు మొదలగునవి అమ్మబడును

గోలకొండ బుక్ డిపో

గ్రంథము	వెల
౧. రెడ్డిరాజుల చరిత్ర చంద్రిక	[illegible]
౨. సంస్కారరత్నము	[illegible]
౩. కన్నడరాజుల వంశావళి	[illegible]
౪. గయోపాఖ్యానము	[illegible]
౫. కృష్ణాలహరి	[illegible]
౬. [illegible] (పద్యములు సచిత్రము)	[illegible]

వర్తకులకు మంచి కమీషన్ ఇయ్యబడును. వెంటనే వ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజర్ గోలకొండబుక్ డిపో

[illegible] బజారు హైదరాబాదు దక్కన్

[illegible] బుద్ధికము, నరములు బలహీనముగానున్న [illegible] మాంద్యము, నరముల బలహీనత [illegible] లగువానికి ప్రపంచ ప్రసిద్ధి బడసిన మా

ఆతంక నిగ్రహ మాత్రలు

అద్భుతమగు మందు

[illegible] సంవత్సరముల నుండి ప్రసిద్ధి నున్నది.

[illegible] మాత్రల [illegible] 1 రూ

[illegible] ఉచితము!

ఉచితము!

కామ శాస్త్రము

ఆరోగ్యమునకు, ఐశ్వర్యమునకు అభివృద్ధికి చక్కని దారిచూపునది

ఉచితముగా పోస్టుఖర్చులున్నూ లేకుండ పంపబడును.

కావలసినవారు ఈక్రిందివారికి వ్రాయుడు:—

ఆతంక నిగ్రహ ఫార్మసీ

[illegible], బ్రాడ్వే మదరాసు

సన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

౧౯౩౧ సంవత్సర నివేదిక

అమలులోనుండు అస్యూరెన్సులు	...	...	రూ. ౮,౩౫,౯౧,౧౫,౩౫
చెల్లింపవలసిన క్రొత్త అస్యూరెన్సులు	...	...	,, ౧,౪౪,౬౪,౦౮,౮౦౭
మొత్తము రివిన్యూ	...	...	,, ౫౯,౬౦ ౧౭,౯౮౩
మొత్తపు వ్యయము	...	...	,, ౩౯,౮౪,౮౫,౪ ౨౮
పాలసీదార్లకు పేమెంటులాభములు (౧౯౩౧)	...	...	,, ౨౫,౦౯,౬౪,౯౪
ఈ అస్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు పేమెంట్లు లాభములు		...	౧,౬౫,౪౭,౫౨,౬౦౬
అధికము, సంభావ్యత, రిజర్వు	...	...	౫,౭౫,౮౧,౩౬౭
మొత్తము అప్పులు (చెల్లించిన కాపిటల్ స్టాకుకలసి	...	...	౧,౬౫,౩౯,౧౬,౬౦
ఆస్తులు (౩౧ డిసంబరు ౧౯౩౧)		...	౧,౭౧,౧౭౯౩,౦౨౭
ఫండ్సు	..	...	౧,౬౩,౩౭, ౨౦,౪౪౨

"పాలసీదార్లకు లాభములు చెల్లించినవిగాని, నియమించినవిగాని, మొత్తము రు౭,౧౩,౦౯,౪౫౧లు లేక సంవత్సర మొత్తమాదాయములోని ప్రియమం ౧౦౦కి ౨౦ కంటె హెచ్చని చెప్పవచ్చును. పై సంఖ్యలవలన, యీ నివేదిక చాలా బాగున్నది"

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంట్లు కావలయును.

అన్ని వివరములకు:—

ఎ. కె హరప్
చీఫ్ ఏజంటు 2095 మహిక్ స్ట్రీటు సికింద్రాబాదు

స్వదేశీ స్టేషనరి కావలయునా

అన్నిరకముల స్వదేశీ కాగితములు స్టార్ అఫ్ ఇండియా పెన్సిళ్లు, ప్రింటింగు ఇంకులు, మావద్ద యెల్లప్పుడు సామాను లుండును. వ్యాపారస్థులకు మా పుస్తకములపై పేర్ల అచ్చొత్తించి యిచ్చెదము. పాకశాలలనుండి జిల్లాల నుండియు ఆర్డర్లను జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో జరుపవలెను.

ది దక్కన్ కామర్షియల్ అండ్ కో
(మద్రాసు పెన్సిళ్లకు ఏజంట్లు)
గౌలిగూడ, హైద్రాబాదు.

కొలంబియన్ ప్రెస్

మావద్ద కొలంబియన్ ప్రెస్ విక్రయమునకు సిద్ధముగానున్నది. మంచి స్థితిలో నున్నది. చిన్నముద్రాక్షరశాల కుపయోగపడును. వెల మున్నగు వివరములకై దిగువ వారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండప్రెస్
౧౯౦౯ తూర్పుబజారు
హైదరాబాదు

గోలకొండ పత్రిక
తూర్పుబజారు హైద్రాబాదు దక్కన్
సంవత్సరము చందా
రు. ౭—౦—౦
అర ,, ౩—౮—౦
విడి పత్రిక ౦—౧—౪

REG No N 45

RegNo.M 2185

STAMP

Printed and Published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad and Editedby K. Balakrishna Reddy